క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: కమల్ రోడ్డులోని 315 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నాయుడువాడ, గాంధీనగర్ ప్రాంతాల్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా కేర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం 18 ఏళ్ల లోపు పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం జిల్లా ప్రసూతి ఆసుపత్రి మొదటి అంతస్తులోని డైస్ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కేర్ ఆస్పత్రి చిన్నపిల్లల గుండె వైద్యులు డాక్టర్ ప్రశాంత్, ప్రకాశ్‌రావు పాటిల్ శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం



పరామర్శిస్తున్న నాయకులు

ముధోల్: మండలంలోని న్యూపిప్రి గ్రామంలో ఇటీవల విద్యుత్‌షాక్‌తో షేక్ మగ్దూం మృతి చెందాడు. ఈ విషయం తెలిసి ప్రజాట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు బుధవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేలను ఆర్థికసాయంగా అందించారు. జాదవ్ సుభాష్‌పటేల్, కాసరి రామకృష్ణ, సాయిలు, సంజీవ్, లక్ష్మణ్, పీసర సాయినాథ్, హైమద్, మాధవరావు, సురేశ్, ఖదీర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో బీజేపీ నాయకుడు మృతి



పోశెట్టి(ఫైల్)

కుభీర్: మండలంలోని పార్డి(బి)గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సునుగురి పోశెట్టి(48)అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందాడు. ఈయన గతంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలాధ్యక్షుడిగా పని చేశారు. ఆర్ఎంపీగా పని చేస్తూనే రాజరాజేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారు. ఇతడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. పార్టీ కార్యకర్తలు, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

కుక్కల దాడిలో మేక మృతి

లక్ష్మణచాంద: కుక్కల దాడిలో ఒక మేక మృతి చెందిన సంఘటన మండలంలోని రాచాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రాచాపూర్‌లో దొంతుల సాయికుమార్ మేకల మందపై మంగళవారం అర్ధరాత్రి కుక్కల గుంపు దాడి చేశాయి. దీంతో తీవ్రంగా గాయపడ్డ ఓ మేక బుధవారం ఉదయం మృతి చెందింది. మేక విలువ రూ.ఏడు వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని సాయికుమార్ వేడుకున్నాడు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

ముధోల్: మండలంలోని తరోడా గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఇద్రిస్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ అశ్రర్ సద్దిఖీ, సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

లోకేశ్వరం: యువత మత్తు పదార్థాలకు దూరం ఉంటూ.. అపరిచితులు కన్పిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని మన్మద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ఫోన్‌కు వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. అనంతరం ఎస్సైని ఉపాధ్యాయులు మల్కాగౌడ్, వినోద్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.

పోషకాహార కిట్లు పంపిణీ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని రైతువేదికలో వరల్డ్ విజన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 24 మందికి పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రత్యూష మాట్లాడారు. అనంతరం చిన్నారులు, వారి తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ బ్రహ్మన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి, మండల ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హనుమన్న, కరుణకుమార్, అంబేడ్కర్ పాల్గొన్నారు.

పెన్నులు, నోట్‌బుక్‌లు పంపిణీ

బాసర: ఎమ్మెల్యే రామారావు పటేల్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ఓని గ్రామ ప్రాథమిక పాఠశాలలో 56మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన నోటుబుక్‌లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివాజీపటేల్, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ఎక్కడి చెత్త అక్కడే..

- మూడో రోజుకు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల నిరసన
- నిర్మల్‌లో అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



సమావేశమైన పారిశుధ్య కార్మికులు



పాతబస్టాండ్ రోడ్డుపై చెత్తాచెదారం



గంగాకాంప్లెక్స్ దుకాణాల సముదాయం వద్ద..



మార్కెట్‌లో ఇష్టానుసారం పడేసిన చెత్త

నిర్మల్‌టౌన్: తమకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు మూడు రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు. దీంతో పట్టణంలో ఎక్కడికక్కడ చెత్త కుప్పలుగా పేరుకుపోయి పారిశుధ్యం అధ్వానంగా మారింది. దోమలు వ్యాప్తి చెంది రోగాల ముప్పు పొంచి ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నిర్మల్ మున్సిపాలిటీలో రెగ్యూలర్ కార్మికులు 15 మంది, కాంట్రాక్ట్ కార్మికులు 287 మంది ఉన్నారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు రెగ్యూలర్ సిబ్బందితో కాలనీలు శుభ్రం చేయిస్తున్నా.. తక్కువ మంది ఉండటంతో దుకాణాలు, ఇళ్ల వద్ద ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతుంది.

మూడు రోజులుగా నిరసన..

తమకు నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికులు మూడు రోజులుగా నిరసన తెలుపుతున్నారు. పూట గడవడం కష్టంగా ఉందని.. పిల్లల ఖర్చులు, స్కూల్ ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యుడు ఉదయించక ముందే రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రం చేసే కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

మూడు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నా.. ఏ ఒక్క అధికారి స్పందించడం లేదు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. నెలకు వేతనం రూ.16వేలు కాగా.. ఇందులోంచి రూ.1400 పీఎఫ్ రూపంలో కట్ చేస్తున్నా.. తమ ఖాతాలో జమ చేయడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు.

కుటుంబ పోషణ కష్టంగా ఉంది



నాలుగు నెలలుగా వేతనాలు రాలేదు. కుటుంబపోషణ కష్టంగా మారింది. వేతనాలు విడుదల చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. మా ఖాతాలో పీఎఫ్ జమ చేసి మాకు బీమా సౌకర్యం కల్పించాలి.

– ముత్యం, కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుడు

రోగాల బారిన పడుతున్నాం



మూడు రోజులుగా కాలనీలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతుంది. దోమలు వ్యాప్తి చెందడంతోపాటు రోగాల బారిన పడుతున్నాం. అధికారులు స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించి.. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి.

– శివాజీ, స్థానికుడు, సోఫీనగర్

సమస్య పరిష్కరిస్తాం..

కార్మికులకు జూన్, జూలై నెలకు సంబంధించిన వేతనాలే చెల్లించాల్సి ఉంది. వీరి జీతాలను బడ్జెట్లో నుంచి ఇవ్వరాదు. వసూలైన పన్నుల నుంచి మాత్రమే ఇవ్వగలుగుతాం. పట్టణంలో పన్నులు పూర్తిస్థాయిలో వసూలు కాక వేతనాలు చెల్లించలేదు. త్వరలోనే కార్మికుల సమస్య పరిష్కరిస్తాం.

– సీవీఎన్ రాజు, మున్సిపల్ కమిషనర్

ఎన్నికల హామీలకు కట్టుబడి ఉంటా

- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



లోకేశ్వరం: నర్సింహనగర్‌తండాలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

లోకేశ్వరం: అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని నర్సింహనగర్ తండాలో తన పుట్టినరోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పిప్రి,బ్రహ్మేశ్వర ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఆయకట్టుకు సాగు నీరందస్తామని పేర్కొన్నారు. నర్సింహనగర్ తండాలో ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని.. 25 ఎకరాలను అందిస్తామని గ్రామస్తులు కోరారు. రాజేశ్‌బాబు, రమేశ్, పండిత్ రావు, సోలంకి భీంరావు, నర్సాగౌడ్, చిన్నరావు, కోటేశ్‌బాబు, శ్రీధర్, లక్ష్మణ్‌రావు, జయసాగర్ రావు, సాయన్న, భాస్కర్, సంజీవ్‌రెడ్డి, రాజేందర్, భీంరావు, గణేశ్, సాహేందర్, అనిల్ పాల్గొన్నారు.

భైంసాలో రక్తదానం

భైంసాటౌన్: పట్టణంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎస్ఎస్ కాటన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. నాయకులు, ఏరియాస్పత్రిలో బీజేపీ పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్ ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏరియాస్పత్రికి రూ.12లక్షల విలువైన సామగ్రి అందజేశారు. సూపరింటెండెంట్ కాశీనాథ్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని శ్రీవిఠలేశ్వర మందిరంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీజేపీ శ్రేణులు ఎమ్మెల్యేపై పూలు చల్లుతూ మందిరంలోకి స్వాగతం పలికారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్, మండలాధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, వడ్నం నగేశ్, ప్యాట లక్ష్మణ్, గులాబ్, దత్తాత్రి, గంగాశేఖర్, సుభాశ్, సాయినాథ్, వైద్యనాథ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ నేతల పూజలు

బాసర: ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని సరస్వతీ అమ్మవారి ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నాల సాయినాథ్ పటేల్, మాజీ జెడ్పీటీసీ పోగుల రాజేశ్వర్, కొండూరి ప్రతాప్‌రావు, బీజేపీ మండలాధ్యక్షుడు కిశోర్ దేశాయ్, మారుతి పటేల్ జాదవ్, మమ్మాయి గంగాధర్, శ్రీనుయాదవ్, సుభాశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వేదపండితుల ఆశీర్వచనం

బాసరలోని సరస్వతి దేవస్థానంలో పూజల అనంతరం అర్చకులు, అధికారులు ఎమ్మెల్యేను వారి స్వగృహంలో కలిశారు. వేద పండితులు ఆశీర్వచనమిచ్చి అమ్మవారి చిత్రపటం బహూకరించారు. ఆలయస్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ప్రధాన అర్చకులు సంజీవ్, ఈవో విజయరామారావు, వైదిక బృందం పాల్గొన్నారు.

ముధోల్: మండలకేంద్రంలోని కంటి దవాఖానాలో బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ సుదర్శన్, బొల్లం నర్సాగౌడ్, పట్టిపురం సతీష్‌రెడ్డి, శ్రీనివాస్, సంతోష మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్

భైంసారూరల్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ అన్నారు. బుధవారం భైంసారూరల్ పోలీస్‌స్టేషన్‌లో శాంతికమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. గతంలో నేరచరిత్ర ఉన్న వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో సీఐ నైలు, ఎస్సై శ్రీనివాస్‌యాదవ్, ప్రజాప్రతినిధులు, సభ్యులు తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: గణేశుడి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఖానాపూర్ సీఐ సైదారావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో యువజన సంఘం సభ్యులు, పార్టీల నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎస్సై రాహుల్ గైక్వాడ్, నాయకులు పాల్గొన్నారు.

మామడ: గణేశుడి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఐ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియ

కుంటాల: ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎంఏ రహీం పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. గ్రామాల్లో ఓటర్లను వార్డుల వారీగా విభజించాలన్నారు. కుటుంబసభ్యులను ఒకేచోట చేర్చాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

సీఐకి సన్మానం

ముధోల్: స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ అవార్డును అందుకున్న ముధోల్ సీఐ మల్లేశ్‌ను బుధవారం ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆరిఫ్ హైమద్, ఆర్టీఐ యాక్ట్ కార్యకర్త వినోద్, హ్యూమన్ రైట్స్ డిస్ట్రిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హుజూర్, అక్బర్ అలీ, నాగేశ్ ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఉట్టి వేడుకలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో 11 జట్లు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి శాంతినగర్ చైతన్య యూత్, ద్వితీయ బహుమతి పద్మావతినగర్ యూత్, తృతీయ బహుమతి ఏకలవ్య యూత్‌కు ఎస్సై లింబాద్రి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజం సురేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కావలి సంతోష్ ప్రదానం చేశారు. ఇంద్రానగర్‌కు చెందిన కొండవేని రమేష్ బహుమతుల దాతగా నిలిచారు. శ్రీరాంనగర్‌కు చెందిన కరిపె రంజిత్ మొదటి బహుమతిగా రూ.వెయ్యి అందజేశారు. అంతకముందు శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గుంజపాకుడు వేడుకల్లో చైతన్యయూత్‌కు చెందిన సల్కం మహేశ్‌కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.500 ప్రోత్సాహకం అందజేశారు. అడ్డగట్ల రాజన్న, పరిమి సురేశ్, దాసరి రమేశ్, రాపెల్లి రాజుయాదవ్, శ్యామ్‌మోహన్‌రావు, శ్యామల గంగాధర్, కృష్ణస్వామి, నిమ్మల రమేష్, ప్రణయ్, ఉదయ్, సుధాకర్, మహేందర్, లోకేశ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ముధోల్: మండల కేంద్రంలోని సాయిమాధవ్‌నగర్, నయాబాది కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం కాలనీవాసులు ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ ఈవో ప్రసాద్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సరిగా లేక వర్షపునీరు రోడ్లపై నిలుస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలని కోరారు.

గ్రామాల్లో పర్యటించిన అధికారులు

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి, తర్లపాడ్, సేవ్యానాయక్‌తండా గ్రామాల్లో బుధవారం పలువురు అధికారులు పర్యటించారు. మండలంలోని సత్తన్‌పల్లి, తర్లపాడ్ గ్రామాల్లో ఎల్ఆర్ఎస్ కింద 2020లో దరఖాస్తు చేసుకున్న వారి ప్లాట్లను క్షేత్రస్థాయిలో ఎంపీవో రత్నాకర్‌రావు, అధికారులు నవీన్, నగేశ్, కార్యదర్శులు రిజ్వాన, ప్రీతి పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించారు. అనంతరం తర్లపాడ్, సేవ్యానాయక్‌తండా పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితా వివరాలు, పారిశుధ్య పనులను పరిశీలించారు.

సన్మానం

కుంటాల: కుంటాలలో వారం పాటు నిర్వహించిన సప్తమి వేడుకలు విజ యవంతమయ్యాయి. అన్నదానం చేసిన మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు అల్లాల శారద, శ్రీనివాస్‌రావు దంపతులను గ్రామస్తులు సన్మానించారు.

ఆపత్కాలంలో అండ

- అనాథ పిల్లలకు రూ.26వేలు అందించిన సమత ఫౌండేషన్ చైర్మన్
- నెలకు రూ.వెయ్యి అందిస్తామని హామీ



గాయత్రికి చెక్కు ఇస్తున్న చైర్మన్ సమత సుదర్శన్

నర్సాపూర్(జి): తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు సమత ఫౌండేషన్ అండగా నిలుస్తుందని సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన సూరపు సాయవ్వ అనారోగ్యంతో ఇటీవల.. ఆమె భర్త నరేందర్ నాలుగేళ్ల కిందట మరణించాడు. దీంతో వారి ముగ్గురి సంతానమైన గాయత్రి (14), సాయికిరణ్ (10), అఖిల్‌కుమార్ (9) అనాథలుగా మారారు. ఈవిషయం తెలుసుకొని స్పందించిన సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ బుధవారం ఇంటికి వెళ్లి పిల్లలను పరామర్శించారు. గాయత్రి భవిష్యత్ అవసరాల కోసం రూ.26 వేల చెక్కును అందజేశారు. ప్రతి నెలా రూ.వెయ్యి అందిస్తామని పేర్కొన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు సాయబ్‌రావు, పీఆర్వో క్రాంతి, సీఈఓ అనిల్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బర్కుంట గంగారాం, ఫసి, నారాయణరెడ్డి, ముత్యం, ప్రభాకర్ పాల్గొన్నారు.

రుణమాఫీ సభలు వినియోగించుకోవాలి

ఖానాపూర్: అర్హులైనప్పటికీ అనివార్య కారణాలతో రుణం మాఫీ కాని రైతులు ప్రభుత్వం నిర్వహించే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆసం రవి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న బీర్నంది, ఎర్వచింతల్, కొలాంగూడ, రంగపేట, పాతఎల్లాపూర్ రైతులు పంచాయతీ కార్యాలయంలో.. ఈనెల 30న ఖానాపూర్, తిమ్మాపూర్ రైతులు ఖానాపూర్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయానికి రావాలన్నారు. ఈనెల 31న సుర్జాపూర్, మేడంపల్లి, బాదనకుర్తి, వచ్చే నెల 2న మస్కాపూర్, రంగపేట, ఖానాపూర్, వచ్చే 4న రాజురా, బావాపూర్(ఆర్), సింగాపూర్, ఎక్బాల్‌పూర్, వచ్చే నెల 5న దిలావర్‌పూర్, గోసంపల్లె, గోడలపంపు, కొత్తపేట, బావాపూర్(కె) పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కుటుంబసభ్యుల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు.

ఉమ్మడి జిల్లాలో హైడ్రా అమలు చేయాలి

ఖానాపూర్: హైదరాబాద్‌లోని చెరువుల్లో ఆక్రమణలను తొలగిస్తున్న హైడ్రాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమలు చేయాలని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నైతం శ్రీనివాస్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్ కోరారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎన్నో చెరువులు కబ్జా కోరల్లో ఉన్నాయన్నారు. ఆక్రమణలు తొలగిస్తే చెరువులు వినియోగంలోకి వచ్చి ఆయకట్టు భూములు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు.

ముధోల్: హైడ్రాను ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు గైని సాయిమోహన్ కోరారు. జిల్లాలో కూడా చెరువులు కబ్జా అయ్యాయని తెలిపారు. భవనాలు, అక్రమ కట్టడాలను గుర్తించేందుకు హైడ్రా ఉపయోగపడుతుందన్నారు.

వారసంతలో దొంగల బెడద

బాసర: మండల కేంద్రంలో ప్రతి బుధవారం జరిగే కూరగాయల సంతలో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మార్కెట్లో కూరగాయలు కొంటూ బాసరకు చెందిన బ్యాంకు సిబ్బందితోపాటు మరో వ్యక్తి సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లారని బాధితులు వాపోయారు. గత వారం కూడా సంతలో ఆరుగురి సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లారని పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగే వారసంతకు చుట్టు పక్కల గ్రామాల నుంచి కూరగాయలు కొనేందుకు వస్తుంటారు. దీనినే అవకాశంగా మల్చుకొని దొంగలు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు సంతపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పండుగలా బీజేపీ సభ్యత్వ నమోదు



మాట్లాడుతున్న సాగర్

సోన్: పండుగలా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ బూత్ స్థాయి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వేద పాఠశాల భవనంలో మాట్లాడారు. వచ్చే నెల 1న జాతీయస్థాయిలో అధ్యక్షుడు జె.పీ నడ్డా.. రాష్ట్ర స్థాయిలో అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. సభ్యత్వం నమోదు చేసుకుని దేశ, ధర్మరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, మార గంగారెడ్డి, హరీశ్‌రెడ్డి, ముత్కపల్లి నరేశ్, శ్రీనివాస్ రాజేశ్వర్, సంతోష్, అమృత్, బాలకష్ణ, నవీన్, పోశెట్టి, ప్రశాంత్, మనోహర్, గంగాధర్, రవి, రాజు పాల్గొన్నారు.

తల్లి, ఇద్దరు పిల్లలకు రక్షణ

- బీజేపీ నాయకుడి ట్వీట్‌కు స్పందించిన కలెక్టర్



బాలసదనంకు తరలిస్తున్న అధికారులు

సారంగపూర్: మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి భిక్షాటన చేస్తున్నట్లు బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ తిరుమలచారి ఈనెల 27న తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం గ్రామానికి బాలరక్షక్ బృందాన్ని పంపించి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. బాలరక్షక్ టీమ్ బాలల సంరక్షణ అధికారి దేవి మురళి వెంటనే మతిస్థిమితం లేని తల్లి, తన ఆరేళ్ల బాబును జిల్లా కేంద్రంలోని బాలసదనంకు తరలించి తన ఎనిమిదేళ్ల పాపను స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. ప్రస్తుతం వారు బాలల పరిరక్షణ అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.

‘రాజకీయంగా ఎదుర్కోలేక కేసులు’



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

ఖానాపూర్: మాజీ సీఎం కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. లిక్కర్ కేసులో ఆధారాలు చూపకుండా కవితను జైలులో పెట్టారని పేర్కొన్నారు. రామునాయక్, రాజు, బీసీ రాజన్న, మోహిద్, కలీల్, ప్రదీప్, శ్రావన్, కళావతి, దివాకర్, రాజు, ఫహీం, నాగేశ్, మధుకర్, మనోజ్, మహిపాల్, శ్రీధర్‌గౌడ్, అజయ్, మధు ఉన్నారు.

సాఠే జయంతి

లోకేశ్వరం: ప్రతి ఒక్కరూ అన్నాభావు సాఠే ఆశయ సాధనకు కృషి చేయాలని మాదిగ సంఘం సభ్యులు అన్నారు. బుధవారం మండలంలోని మన్మద్ గ్రామంలో సాఠే 104వ జయంతి నిర్వహించారు. సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం అధ్యక్షుడు సతీశ్, నాయకులు బాయమోల్ల భోజన్న, వీడీసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

పలువురి చేరిక

భైంసాటౌన్: పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో బుధవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ సమక్షంలో పలువురు బీజేపీలో చేరారు. హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు రావుల రాము, కిసాన్‌గల్లీవాసులు, యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.